News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :350 | ఖమ్మం | ఆదివారం ఫిబ్రవరి 2, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# 12.75 లక్షల వరకు పన్ను సున్నా

## ఐటీ పరిమితి పెంపుతో ఉద్యోగులకు బిగ్ రిలీఫ్
## అసెంబ్లీ ఎన్నికల కోసం బీహార్ పై వరాల జల్లు

| ఆదాయం (రూ. లక్షల్లో) | పన్నుశాతం |
|---|---|
| 0–12.75 | 0 |
| 12–16 | 15 |
| 16–20 | 20 |
| 20–24 | 25 |
| 25 ఆపైన | 30 |

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా..



**తగ్గనున్న ధరలు**
- మొబైల్ ఫోన్లు
- ఎల్సీడీ, ఎల్ఈడీ టీవీలు
- ఎలక్ట్రిక్ వాహనాలు
- తోలు వస్తువులు
- వైద్య పరికరాలు
- ఫ్రోజెన్ చేపలు, చేపల పేస్ట్
- క్యాన్సర్ మందులు
- వెట్ బ్లూ లెదర్
- క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు
- 12 కీలకమైన ఖనిజాలు
- ఓపెన్ సెల్
- దేశంలో తయారైన దుస్తులు

**ధరలు పెరిగేవి..**
- ఫ్లాట్ ప్యానెల్ డిస్ ప్లే
- సిగరెట్లు



నిర్మలా సీతారామన్ రెండో అతిచిన్న బడ్జెట్ ప్రసంగమిదే... పలు రికార్డులు నమోదు

8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళగా రికార్డు

## కేటాయింపుల వివరాలు ఇవిగో...

- రక్షణ రంగం- రూ.4,91,732 కోట్లు
- గ్రామీణాభివృద్ధి- రూ.2,66,817 కోట్లు
- హెూంశాఖ- రూ.2,33,211 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలు- రూ.1,71,437 కోట్లు
- విద్యా రంగం- రూ.1,28,650 కోట్లు
- ఆరోగ్య రంగం- రూ.98,311 కోట్లు
- పట్టణాభివృద్ధి- రూ.96,777 కోట్లు
- ఐటీ, టెలికాం రంగం- రూ.95,298 కోట్లు
- ఇంధన రంగం- రూ.81,174 కోట్లు
- పారిశ్రామిక, వాణిజ్య రంగాలు- రూ.65,553 కోట్లు
- సామాజిక సంక్షేమ రంగం- రూ.60,052 కోట్లు
- శాస్త్ర సాంకేతిక రంగం- రూ.55,679 కోట్లు

ఉద్యోగులకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గుడ్ న్యూస్ చెప్పారు. రూ.12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయ పన్నును మినహాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. స్టాండర్డ్ డిడక్షన్తో కలుపుకొంటే రూ.12.75 లక్షల వరకు పన్ను సున్నాగా ఉంటుందన్నారు. ఇవాళ కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ పార్లమెంటులో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఈ సంద ర్భంగా ఆదాయపు పన్ను పరిమితిని సవరిం చారు.

వివరాలు 2లో..

## ఏపీకి కేటాయింపులు ఇవే:

- పోలవరం ప్రాజెక్టుకు - రూ. 5,936 కోట్లు
- పోలవరం ప్రాజెక్ట్ కు బ్యాలెన్స్ గ్రాంట్ - రూ. 12,157 కోట్లు
- విశాఖ స్టీల్ ప్లాంట్ కు - రూ. 3,295 కోట్లు
- విశాఖ పోర్ట్ కు - రూ.730 కోట్లు
- రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ. 240 కోట్లు
- జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కు - రూ. 186 కోట్లు
- లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ఆపరేషన్ కు - రూ. 375 కోట్లు
- ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి - రూ. 162 కోట్లు
- ఏపీ ఇరిగేషన్, లైవ్లీహుడ్ ఇంప్రూవ్ మెంట్ ప్రాజెక్ట్ రెండో దశకు - రూ.242.50 కోట్లు.

- అద్దె ఆదాయంపై రూ. 6 లక్షల వరకు నో టాక్స్
- తోలు పరిశ్రమ, బొమ్మల తయారీకి రాయితీలు
- సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు గ్రామీణ్ క్రెడిట్ కార్డ్స్
- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంపు
- 1 దేశంలో 50 టూరిస్టు ప్లేసుల అభివృద్ధి
- రాష్ట్రాలకు రూ. లక్షన్నర కోట్ల వరకు రుణాలు 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్

## వైఎస్ షర్మిలతో విజయసాయిరెడ్డి భేటీ.. రాజకీయాలపై మూడు గంటలపాటు చర్చ!



- ఇటీవలే రాజకీయాల నుంచి తప్పుకున్న విజయసాయిరెడ్డి
- రెండ్రోజుల క్రితం షర్మిల ఇంటికి వెళ్లి ఆమెతో మూడు గంటలపాటు సమావేశం
- రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్న భేటీ

వివరాలు 2లో..

## అడిగిందేమిటి.. ఇచ్చిందేంది?
### కేంద్ర బడ్జెట్ పై సీఎం అసంతృప్తి



వివరాలు 2లో..

- కేంద్ర బడ్జెట్... కమాండ్ కంట్రోల్ రూంలో రేవంత్ రెడ్డి కీలక భేటీ
- భేటీలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఆర్థిక శాఖ అదికారులు
- కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిందేమిటి? ఇచ్చిందేమిటంటూ ముఖ్యమంత్రి అసంతృప్తి
- బడ్జెట్‌పై శ్రీధర్ బాబు అసహనం

## సీఎం రేవంత్ హనీమూన్ పీరియడ్ క్లోజ్...
# ఇకపై సిన్మానే

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హనీమూన్ పీరియడ్ అయిపోయిందని.. ఇకపై సినిమా చూపిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం దాస్యనాయక్ తండాలో శనివారం (ఫిబ్రవరి 1) అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్

వివరాలు 2లో..



## నేడు కేబినెట్ సబ్ కమిటీకి కుల గణన రిపోర్టు




హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన కుల గణన సర్వే ఇప్పటికే పూర్తి అయిన విషయం తెలిసిందే. ప్లానింగ్ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేసి నివేదికను సిద్ధం చేసింది. ఈ తుది రిపోర్టును ఫిబ్రవరి 2వ తేదీన కేబినెట్ సబ్ కమిటీకి ప్లానింగ్ కమిషన్ సమర్పించనుంది. ఈ నేపథ్యంలో కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఆయన ఛాంబర్లో కమిటీ భేటీ కానుంది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు దామోదర రాజ నర్సింహా, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మల్లు రవి హాజరు కానున్నారు. ఈ భేటీలో ప్లానింగ్ కమిషన్ సమర్పించిన కుల గణన నివేదికపై కమిటీ చర్చించనుంది. అనంతరం ఫిబ్రవరి 5వ తేదీ ఉదయం

వివరాలు 2లో..

## నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు

- అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- మోటకట్ల గ్రామంలో పెన్షన్ల పంపిణీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఐటీ ఉద్యోగులు, ప్రజలతో చంద్రబాబు ముఖాముఖి



అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లి మండలం మోటకట్లలో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు వారికి స్వయంగా పెన్షన్ అందించారు. అంతకముందు సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోటకట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

వివరాలు 2లో..



# తెలంగాణకు గుండు సున్నా..
## కేంద్ర బడ్జెట్‌లో దమ్మిడీ విదిల్చని ఎన్డీఏ సర్కారు

- రాష్ట్రంపై కరుణ చూపని కేంద్రం
- 1.65 లక్షల కోట్లతో ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వం
- బయ్యారం ఊసు లేదు.. ట్రిపుల్ ఆర్ ప్రస్తావన లేదు
- హైదరాబాద్ ఏఐ సిటీకి నో ఫండ్స్
- ఫ్యూచర్ సిటీని పట్టించుకోలే.. మెట్రో సెకండ్ ఫేజ్ కు నిధులియ్యలే
- దమ్మిడీ విదిల్చని ఎన్డీఏ సర్కారు
- ఇద్దరు కేంద్ర మంత్రులున్నా వచ్చింది సున్నా

హైదరాబాద్: కేంద్ర హెూంశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ దమ్మిడీ విదిల్చలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్లు వెళ్లి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రూ. 1.65 లక్షల కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపితే ఒక్క రూపాయి కూడా విదిల్చకపోవడం గమనార్హం. మూడు ఏఐ సిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అందులో

వివరాలు 2లో..

# 12.75 లక్షల వరకు పన్ను సున్నా

ఏటా రూ.18 లక్షల వరకు ఆదాయం వచ్చేవారికి రూ.70 వేల వరకు లబ్ది చేకూ రనుంది. రూ.25 లక్షల వరకు ఆదాయం వచ్చేవారికి రకూ.1.10 లక్షల వరకు బెనిఫిట్ అవుతుంది. ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న బీహార్ పై కేంద్రం వరాల జల్లు కురిపించింది. ఆ రాష్ట్రంలో మఖానా బోర్డు

### నిర్మలకు పూజలు

హైదరాబాద్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ఇన్వెస్టర్స్ పూజలు చేశారు. బడ్జెట్ తమకు అనుకూలంగా ఉండాలని వేడుకున్నారు. మరోవైపు ఇన్కమ్ ట్యాక్స్ శాబ్లలో మార్పులొస్తాయే మోనని ఉద్యోగులు ఆశతో ఎదురు చూశారు. కాగా.. టీవీలో నిర్మల ఫొటోకు పూజ చేస్తున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు. బీహార్లో ఏర్పాటుచేయనున్న మఖానా బోర్డు ద్వారా వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటిం గ్ అవకాశాలు మెరుగుపడనున్నాయని మంత్రి వెల్లడించారు. వ్యవసాయానికి ఊత మిస్తూ.. పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తూ కేటాయింపులు చేశారు. మహిళల స్వయం సహాయక సంఘాలకు గ్రామీణ క్రెడిట్ కార్డులు ఇవ్వనున్నట్టు తెలిపారు.

### ఏమిటీ మఖానా?

బీహారీలు చాలా ఏళ్లుగా మఖానాను పండిస్తున్నారు. ఇక, మఖానా అనగా ఇదొక రకమైన ఆహారం. ఇవి ఆకుల మాదిరిగా ఉండి గింజలాంటి నిర్మాణంలో ఉంటాయి. వీటిలో గింజల లాంటివి వస్తాయి. దేశంలో 90 శాతం మఖానాను బీహార్లో మాత్రమే ఉత్పత్తి చేస్తారు. ఉత్తర బీహార్ ప్రాంతంలో అధికంగా పండిస్తా రు. దీంతో ఆ ప్రాం తానికి మఖానా ప్రాంతం అపే పేరు కూడా వచ్చింది. బడ్జె ట్లో మఖానా కోసం ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేస్తు న్నట్టు ప్రకటనతో కేంద్ర ప్రకటించింది. ఈ రంగంలో కొత్తగా ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడనున్నాయి. మఖానాకు డిమాండ్ పెరుగుతున్నందునే ప్రభుత్వం దాని ఉత్పత్తిని మరింత ప్రోత్సహించాలని యోచిస్తోంది.

### ఆదాయపు పన్ను పరిమితి పెంపు....

బడ్జెట్ లో వేతన జీవులకు కేంద్రం భారీ ఊరట కల్పించింది. మధ్యతరగతి ప్రజలకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచింది. రూ.12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు కల్పించింది. టీడీఎస్ పై వడ్డీ ఆదాయంపై ప్రస్తుతం ఉన్న రూ.50 వేల పరిమితిని రూ. లక్షకు పెంచుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించింది. అద్దె ద్వారా వృద్ధులు పొందే ఆదాయంపై ప్రస్తుతం ఉన్న రూ.2.4 లక్షల పరిమితిని రూ. 6 లక్షలకు పెంచింది.

రూ. 12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు కల్పిస్తున్నట్లు ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. కొత్త పన్ను విధానంలో ఈ మినహాయింపును వర్తింపజేస్తామని తెలిపారు. దీనికి స్టాండర్డ్ డిడక్షన్ కూడా కలుపుకుంటే మరో రూ.75 వేల వరకు పన్ను మినహాయింపు పెరగనుంది. మొత్తంగా రూ.12.75 లక్షల వార్షికాదాయం వరకు ఆదాయపు పన్ను మినహాయింపు లభించనుంది.

### ఎస్సీ, ఎస్టీ మహిళలకు గుడ్‌న్యూస్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన మహిళలకు కేంద్రం తీపి కబురు చెప్పింది. ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం టర్మ్ లోన్ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద వచ్చే ఐదేళ్లలో రూ. 2కోట్ల వరకు రుణాలు అందించనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పథకం ద్వారా మొత్తం 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. తొలిసారి సొంత వ్యాపారాలను ప్రారంభించే, ఉన్న వ్యాపారాలను విస్తరించాలనుకునే మహిళలకు ఈ పథకం ఉపయోగపడుతుంది. అలాగే ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా మహిళలకు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నిర్మలా సీతారామన్ చెప్పారు.

# నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు

- మొదటి పేజి తరువాయి

పెన్షన్ దారులు, ఐటీ ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాలెడ్జ్ పెంచుకోండి

నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు. ఒకప్పుడు నేను ఐటీని ప్రమోట్ చేశాను. అప్పుడు ఎవరికీ ఐటీ అంటే తెలీదు. బిల్ గేట్స్ ఇంటర్నెట్ తీసుకొచ్చాక ప్రపంచమంతా కుగ్రామంగా మారింది. ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఆనాడు ఫైల్స్ మోసుకెళ్లి అమెరికాలో ప్రముఖ కంపెనీల చుట్టూ తిరిగాను. హైటెక్ సిటీ కట్టేందుకు చాలా శ్రమించాను. ఎన్నో సమావేశాలు నిర్వహించాను. హైటెక్ సిటీ చూశాక యువతకు బాగా చదువుకోవాలని ఆశ పుట్టింది. 9 ఏళ్లలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చాను. ఆ కాలేజీలను చూసి యువత చదువుకున్నారు. ప్రపంచమంతా మన తెలుగువాళ్లు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. నేడు అమెరికన్స్ తలసరి ఆదాయం 60 వేల డాలర్లు ఉంటే, అక్కడి మన తెలుగు వారి తలసరి ఆదాయం లక్షా 20 వేల డాలర్లుగా ఉంది.

నన్ను అరెస్ట్ చేసినప్పుడు 80 దేశాల్లో తెలుగువారు 53 రోజులు ప్రదర్శన చేశారు. 100 దేశాల్లో మన తెలుగు వారు ఉండటం గర్వ కారణం. ఏపీని వర్క్ ఫ్రమ్ హోమ్ హబ్ గా మారుస్తాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాను. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హోమ్ తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుంది. భవిష్యత్ లో గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పించేందుకు స్పేస్ క్రియేట్ చేస్తాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీలు పెడుతున్నాం. ఐదు ప్రాంతాల్లో టాటా ఇన్నవేషన్ హబ్స్ రాబోతున్నాయి. మీ ఊర్లోనే కూర్చుని పనిచేయవచ్చు. వీటితో పాటు వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటూ అదనంగా సంపాదించవచ్చు.

### లోకేశ్ ఆలోచనల నుంచే వాట్సాప్ గవర్నెన్స్

యువగళం పాదయాత్ర సమయంలో లోకేశ్ ఆలోచనలు నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాము. ఏడు నెలల్లో చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను. నా తల్లి కష్టం ఏ ఆడబిడ్డకూ రాకూడదని దీపం పథకం పెట్టి దేశంలోనే మొదటిసారి గ్యాస్ అందించాము. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. త్వరలో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తాం.

కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతు భరోసా కింద రూ. 20 వేలు అందిస్తాం. రూ. 6 కోట్లతో ఈ జిల్లాలో గుంతలు లేని రోడ్లు వేశామంటే మీరు ఎంచుకున్న ప్రభుత్వం ఏం చేసిందో ఈ ఒక్క ఉదాహరణ చాలు.

### సీమ సస్యశ్యామలానికి ఎన్టీఆర్ కారణం

ఓ వైపు ఐటీ మరోవైపు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. రాయలసీమ నేడు ఇలా అయినా ఉందంటే అందుకు ఎన్టీఆర్ కారణం. రాయలసీమలో ప్రాజెక్టులు ప్రారంభించింది ఎన్టీఆర్ అయితే నేను వాటిని ముందుకు తీసుకెళ్లాను. 2014-2019 మధ్య నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ. 64 వేల కోట్ల వ్యయం చేశాము. గత ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. విధ్వంస పాలనపై ప్రశ్నిస్తే నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. మళ్లీ డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన పరిస్థితి తెచ్చారు. మీకు కులాలు, ప్రాంతాలు, మతాలు వద్దు. ఎవరు మనకు న్యాయం చేశారు, ఎవరు ముందు చూపుతో ఆలోచించారు, ఎవరి వల్ల బాగుపడ్డామో మీరు ఆలోచించగలిగారంటే ఎప్పటికీ ఈ ప్రభుత్వానికే ఓటేస్తారు... అని సీఎం చంద్రబాబు అన్నారు.

# సీఎం రేవంత్ హనీమూన్ పీరియడ్ క్లోజ్... ఇకపై సిన్మానే

- మొదటి పేజి తరువాయి

ఆశయాలు పుణికుపుచ్చుకున్న నాయకుడు కేసీఆర్ అని.. ఆర్టికల్ 3 ఆధారంగా శాంతియుత మార్గంలో పోరాడి తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. రిజర్వేషన్లు మాత్రమే కాదు..1952 లో ఆడబిడ్డలకు ఓటు కలిగించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. లగచర్లలో భూములివ్వం అని కొట్లాడే హక్కు కల్పించింది కూడా దాదాసాహెబ్ అంబేద్కరేనని అన్నారు. పరిగి నియోజకవర్గంలో 52 గిరిజన తాండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల హయాంలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దూసుకుపోయిందన్నారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అన్నాడు.. ఎవరికైనా పడ్డాయా..? తులం బంగారం, స్కూటీలు, స్కాలర్ షిప్‌లు టకీ టకీమని ఇస్తామన్నాడు.. ఎవరికైనా ఇచ్చారా అని ప్రశ్నించారు.

71 ఏళ్ల కేసీఆర్ ను పట్టుకొని సక్కగా నిలబడు అంటూ సీఎం రేవంత్ ఎద్దేవా చేశాడు. కేసీఆర్ నిలబడకపోవచ్చు.. కానీ 4 కోట్ల తెలంగాణ ప్రజలను దేశంలో అత్యున్నత స్థానంలో నిలబెట్టాడని కౌంటర్ ఇచ్చారు.

కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ అంటే లాటరీ అంటూ సెటైర్ వేశారు. కేసీఆర్ అసెంబ్లీ కి వచ్చుడు కాదు.. దమ్ముంటే లగచర్లకు సెక్యూరిటీ లేకుండా రా.. లేదంటే నేను కొడంగల్ వస్తా.. నన్ను పోలీసులతో ఆపకు అంటూ సీఎం రేవంత్ కు సవాల్ విసిరారు. కనీసం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు కూడా రావడానికి అనుమతి ఇవ్వలేదని మండిపడ్డారు. ఎలక్షన్ కంటే ముందు నువ్వు సిరిసిల్ల వస్తే మేం ఆపినమా.. నువ్వు బూతులు తిడితే ఏమన్న అన్నమా అని నిలదీశారు. ప్రభుత్వ అధినేతలు ఆజమాయిషీ చేస్తే ఎవ్వరూ భయపడవలసిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా వంద శాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు. అనుముల రేవంత్ రెడ్డి కాదు.. రేవంత్ అబద్దాల ముఖ్యమంత్రి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలోని ఒక్కో రైతుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.17,500 బాకీ ఉంది. లోకల్ ఎలక్షన్లు ఉన్నాయి.. అందుకే రైతు భరోసా అంటూ నాటకాలు చేస్తున్నారు. ఓటు అడగడానికి వస్తే మీకు బాకీ ఉన్న డబ్బులు అడగండని రైతాంగానికి సూచించారు. జైల్లో ఉన్న హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వస్తే బేడీలు ఏసీ తీసుకపోయిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదని విమర్శించారు. మన అందరికీ అండగా కేసీఆర్ ఉన్నారని... అవసరమైనప్పుడు ఆయనకు బయటకు వస్తాడని.. ఇ కాంగ్రెసోళ్ళ భరతం పడతాడని.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు.

# అడిగిందేమిటి.. ఇచ్చిందేంది?

కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం... మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ,

ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల ప్రాధాన్యతపై వారు చర్చించారు.

### బడ్జెట్‌పై శ్రీధర్ బాబు

దేశ జీడీపీలో ఎక్కువ భాగం తెలంగాణదే అయినప్పటికీ, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన నిధుల వాటా తప్పనిసరిగా రావాలని ఆయన అన్నారు. పక్క రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు నిధులు ఎందుకు ఇచ్చారనే ఆలోచన తెలంగాణ ప్రజల్లో కలగకుండా ఉండాలంటే, ఇక్కడి బీజేపీ నాయకులు నిధులు తీసుకురావాలని ఆయన అన్నారు.

## జగన్ ప్రజల్లోకి వస్తారు... పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

వైసీపీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క వైసీపీ నేత, కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అన్ని వర్గాలతో కలిసి ముందుకు సాగాలని చెప్పారు. పార్టీ గురించి భయపడాల్సిన అవసరం లేదని... ప్రతిపక్షంలో ఉన్నామని నిరాశ చెందవద్దని... మనకు 46 శాతం ఓటింగ్ వచ్చిందని అన్నారు. త్వరలోనే జగన్ ప్రజల్లోకి వస్తారని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పెద్దిరెడ్డి సూచించారు. కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలను కొనసాగించిన ఘనత జగన్ దని చెప్పారు. కోవిడ్ సమయంలో రెండేళ్ల పాటు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ... ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేశారని కొనియాడారు. కరోనా సమయంలో చంద్రబాబు, లోకేశ్ హైదరాబాద్ లోని ఇంటికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.

ఏ ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పెద్దిరెడ్డి చెప్పారు. ప్రజల తరపున పోరాటం చేయాలని... జగన్ ను మళ్లీ సీఎంను చేసుకోవాలని అన్నారు.

## వేతన జీవుల ఖాతాల్లో కోతలు, వాతల్లేవ్.. రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రూ.12 లక్షల ఆదాయం వరకు ఇక పన్ను లేదని పేర్కొన్నారు. వేతన జీవుల ఖాతాల్లో ఇక కోతలు, వాతలు ఉండవని, వారి బంగారు భవితకు ప్రణాళికలు మాత్రమే ఉంటాయని తెలిపారు.

ఇది కేవలం పద్దు కాదని, ప్రతి భారతీయ కుటుంబంలో సంతోషాల పొద్దు అని పేర్కొన్నారు. మధ్య తరగతి కుటుంబాల్లో చిరునవ్వులు, వేతన జీవుల ముఖాల్లో సంతోషపు వెలుగులు నింపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి భారతీయులందరి తరపునా కృతజ్ఞతలు అంటూ ఆయన పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదని, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, స్వావలంబన, వృద్ధి, శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ కు ఒక రోడ్ మ్యాప్ అని ఆయన మరో ట్వీట్ చేశారు.రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్‌లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే దిశగా సాగిందని పేర్కొన్నారు.సాహసోపేతమైన, సమ్మిళిత, భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్‌ను రూపొందించినందుకు ప్రధానమంత్రి మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేశ ప్రజలందరి తరపున వారికి ధన్యవాదాలు తెలిపారు.

## నేడు కేబినెట్ సబ్ కమిటీకి కుల గణన రిపోర్టు

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ కేబినెట్ సమావేశమై కులగణన రిపోర్టుకు ఆమోదం తెలపనుంది. అదే రోజు మధ్యాహ్నం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కులగణన నివేదికను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. నివేదికపై చర్చ అనంతరం కుల గణన రిపోర్టుకు అసెంబ్లీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. కుల గణన నివేదికకు ఆమోదం లభించిన తర్వాత దాని ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## వైఎస్ షర్మిలతో విజయసాయిరెడ్డి భేటీ.. రాజకీయాలపై మూడు గంటలపాటు చర్చ!

రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించి సంచలనం రేపిన విజయసాయిరెడ్డి మరో సంచలనానికి కారణమయ్యారు. మూడు రోజుల క్రితం ఆయన హైదరాబాద్‌లోని వైఎస్ షర్మిల నివాసానికి వెళ్లి దాదాపు మూడు గంటలపాటు ఆమెతో సమావేశమైనట్టు తెలిసింది. ఈ సందర్భంగా రాజకీయాలపై చర్చించినట్టు తెలిసింది. మధ్యాహ్న భోజనం కూడా అక్కడే చేశారని సమాచారం. జగన్‌కు, షర్మిలకు మధ్య విభేదాలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో జగన్‌కు అత్యంత సన్నిహితుడైన విజయసాయి షర్మిలతో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో మరోమారు తీవ్ర చర్చనీయాంశమైంది.

విజయసాయి రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటించినప్పుడు షర్మిల ఆయనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గతంలోనూ పలుమార్లు ఆయనపై విరుచుకుపడ్డారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ఇకనైనా నిజాలు బయటపెట్టాలని సూచించారు. జగన్ విశ్వసనీయత కోల్పోయారు కాబట్టే విజయసాయి పార్టీని వీడారని విమర్శించారు. ఇలాంటి సమయంలో వీరిద్దరూ భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## తెలంగాణకు గుండు సున్నా.. కేంద్ర బడ్జెట్‌లో దమ్మిడీ విదిల్చని ఎన్డీఏ సర్కారు

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ పేరు లేకపోవడం నిరాశకు గురి చేసింది. నిర్మలా సీతారామన్ స్పీచ్‌లో బయ్యారం స్టీల్ ప్లాంట్, హైదరాబాద్ - నాగ్ పూర్ కారిడార్, మెగా లెదర్ పార్కు అంశాలను ప్రస్తావించలేదు. మెట్రో రెండో దశ విస్తరణకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని కూడా కేంద్రం అటకెక్కించింది. ముచ్చర్లలో ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వలేదు. దీంతో పాటు ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉంటున్న పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడంతోపాటు నిధులు ఇవ్వాలని కోరినా కేంద్రం పట్టించుకోలేదు. ఐటీఐఆర్ ను అటకెక్కించింది.

నదుల అనుసంధానాన్ని కీలకమైన అంశంగా భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం మూసీ%-గోదావరి లింకేజీకి నిధుల అంశాన్ని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఒక్క రూపాయి కూడా తేలేక పోయారనే విమర్శలు వస్తున్నాయి.

## ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ నియామకం

### ఢిల్లీలోని ఏపీ భవన్ వేదికగా విధులు నిర్వహించనున్న ఆర్పీ ఠాకూర్

### రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్న ఆర్పీ ఠాకూర్

### ఉత్తర్వులు జారీ చేసిన సాధారణ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా

మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఢిల్లీలోని ఏపీ భవన్ వేదికగా ఠాకూర్ విధులు నిర్వహిస్తారని, ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగనున్నారని ఉత్తర్వులో పేర్కొన్నారు. 1986 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఆర్పీ ఠాకూర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా, శాంతిభద్రతలు (లా అండ్ ఆర్డర్) ఏడీజీగా, అనంతపురం, చిత్తూరు డీఐజీగా, 2016 నవంబర్ 19 నుంచి ఏపీ అవినీతి నిరోధక శాఖ డీజీగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత 2018 జూలై 1 నుంచి 2019 జూన్ 1 వరకు ఏపీ డీజీపీగా కొనసాగారు. అనంతరం ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్‌గా, తర్వాత ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు.రాష్ట్ర ప్రభుత్వం ఒకే రోజు ఇద్దరు విశ్రాంత సీనియర్ ఐపీఎస్ అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించడం విశేషం. శనివారమే విశ్రాంత ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావును పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా చంద్రబాబు ప్రభుత్వం నియమించింది. అదేవిధంగా, ఆర్పీ ఠాకూర్‌ను ప్రభుత్వ సలహాదారుగా నియమించింది.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.





- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.
- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి.
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ.
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 01,**
శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఐ డి ఓ సి కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టు దిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.

శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ ,జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 23 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1949 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. దీనిలో పురుషులు 1038 మరియు మహిళలు 911 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ తుది జాబితా అనంతరం ఉపాధ్యాయ ఓటర్ నమోదు దరఖాస్తులు 108 ఉన్నాయని, అందులో 47 ఆమోదించ బడినవని, 27 దరఖాస్తులు తిరస్కరించ బడిన అని తెలిపారు. అధికారుల వద్ద 34 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, సి పి ఓ సంజీవరావు, ఎన్నికల సూపరింటెంట్ ధార ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్ష డప్పుల వాల్ పోస్టర్ %డ%కరపత్రాల విడుదల.



**సి కె న్యూస్ ఫిబ్రవరి 1 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలు , వాల్ పోస్టర్స్ విడుదల చేయడంమైనది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతిని ,

బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌరవ మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు, లక్ష డప్పుల వేల గొంతుల కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. కావున ఈ కార్యక్రమానికి మాదిగ, మాదిగ ఉపకులాలు, ఉపకులాల్లో ఎదిగిన వంటి ప్రజాప్రతినిధులు ప్రతి మాదిగ సోదర, సోదరీమణులు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

డప్పు కళాకారులు ,ప్రతి కళాశాల , ప్రతి యూనివర్సిటీ నుండి అధ్యాపకులు, విద్యార్థులు మాదిగ సామజిక వర్గం బిడ్డలు భుజాన డప్పును వేసుకొని మాదిగల సాంస్కృతిక చిహ్నంగా ఉన్నటువంటి డప్పును ప్రతి ఒక్కరూ విధిగా తీసుకొని రావాలి, ప్రపంచంలోనే అతిపెద్ద భారీ సంస్కృతిక మహా ప్రదర్శన లక్షల డప్పులతో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నగరంలో మాదిగల ఆవేదనను ప్రపంచానికి చాటింపు వేస్తున్నామని తెలియజేస్తూ ఫిబ్రవరి 7న మాదిగ ,మాదిగ ఉపకులాల వారు వర్గీకరణకు మద్దతు ఇచ్చేవారు వర్గీకరణను సమర్థించే ప్రతి ఒక్కరు, ఫిబ్రవరి 7 న హైదరాబాదుకు వచ్చి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు ఎం డి శంషుద్దీన్ ఎమ్మెస్ కే మండల అధ్యక్షుడు, చిలుక రాజు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి, చిలుక సదానందం మాదిగ, మండల నాయకులు, బొడ్డు ఆల్బర్ట్,అన్నం మునిగాల శ్రీనివాస్, సోంపెల్లి సూరిబాబు, గంగారపు కుమారస్వామి,ఎలా రమేష్,చిలుక గణేష్, సింగరపు పోచయ్య,సింగరప్ అరవింద్, గుంజా రాజా రామ్,ఎలా రాజు,ఎర్ర శ్రీను, పంబాల శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ సింగరేణి కార్మికుడికి సహెూద్యోగుల ఆత్మీయ సత్కారం.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 01:**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్ 2 రిలే సి లో డంపర్ ఆపరేటర్ గా పనిచేసి (మాజీ సైనికులు)పదవీ విరమణ చేసిన ఎం సురేష్, సునీత దంపతులను శనివారం పీవీ కాలనీ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో తోటి ఆపరేటర్లు సహెూద్యోగులు పుష్పగుచ్చం శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఓసి-2గని ఆవరణలో సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాల నాయకులు కార్మికులు కూడా ఘనంగా సత్కరించారు. భారత సైనికునిగా దేశానికి విశిష్ట సేవలు అందించటమే కాకుండా అనంతరం సింగరేణి సంస్థలో ఆపరేటర్ గా చేరి సింగరేణి సంస్థకు సురేష్ చేసిన సేవలను పలువురు అధికారులు కార్మిక సంఘాల నాయకులు కొనియాడారు. ఉద్యోగపర్వం లో పదవీ విరమణ సర్వసాధారణమేనని సురేష్ విశ్రాంత జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు. అనంతరం పదవీ విరమణ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీకే ఓ సి- 2 గని మేనేజర్ కె సురేష్ కుమార్, అధికారులు కోడి కృష్ణమూర్తి, నాగేంద్ర కుమార్, సంక్షేమ అధికారి ఓంకారి బాపు, కార్మిక సంఘాల నాయకులు వై రాంగోపాల్, ఎస్ కుమారస్వామి (ఏఐటీయూసీ) వత్సవాయి కృష్ణంరాజు, సిల్వేరు గట్టయ్య, (ఐ ఎన్ టి యు సి) మ్యాన్ వే క్లర్క్ శేఖర్ ఆపరేటర్లు మరియు సూపర్వైజర్లు, కార్మికులు ఆకారపు సమీంద్రచారి, మిద్దెపాక శ్రీనివాస్, ఐ శంకర్,పూజారి అర్జున్ రావు, ఈ యాకయ్య, మందా అంజయ్య, పొదే%శీ% శ్రీనివాస్, ఏ లక్ష్మీనారాయణ, సిహెచ్ శ్రీనివాస్, గోశిక కుమారస్వామి,ఎం రాధాకృష్ణ, పి శంకరాచారి, తాటి సత్యనారాయణ, కె బాబులాల్, కుడి కుడిపూడి సుధాకర్,మట్టపర్తి నాగరాజు, కుతుబుద్దీన్, ఈశ్వరయ్య, కే నాగరాజు,ఆరీఫ్ పాషా,దరిసా రమేష్ బాబు, పిసి మహాపాత్ర బిఎస్ పెరుమాళ్, బి భాస్కర్ రెడ్డి, నునావత్ రమేష్, అనిల్ కుమార్ పెద్ద ఎత్తున ఉద్యోగులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై రావులపల్లి విమర్శ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 01,**కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ కి గుండు సున్నా మిగిలిందని రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో 16 పార్లమెంటు స్థానాలు గెలిచి తెలంగాణ ప్రయోజనాలు కాపాడడం లో విఫలమయ్యాని ప్రజలు నమ్మి జాతీయ పార్టీలకు పార్లమెంటులో పట్టం కడితే కనీసం పార్లమెంట్లో తెలంగాణ ప్రయోజనాల పట్ల మాట్లాడటం కూడా కరువైందని పూర్తిగా తెలంగాణ ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని బీ ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు..

# ఫిబ్రవరి 5,6 తేదీల్లో పాల్వంచ పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

- ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 01,** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జూలూరుపాడు మండల నాయకులు పి. పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాల్వంచ పట్టణ కేంద్రంలో ఈనెల 5-6 తేదీలల్లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహా సభలు విజయవంతం కై శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.పవన్ మాట్లాడుతూ... జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతల ను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనేక మంది విద్యార్థి అమరవీరులు ప్రాణ త్యాగం చేసిన త్యాగాల గడ్డపై 4వ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. జిల్లా మహాసభలకు జిల్లాలోని 23 మండలాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు, భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదం కై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ హైస్కూల్ నాయకులు సాయి, కిరణ్, చరణ్, హర్ష, నందిని, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విమానాశ్రయం, మైనింగ్ యూనివర్సిటికి నిధులేవీ.

- వ్యవసాయ, ఉపాధి రంగాలకు కోత విధించి బడ్జెట్లో తీరని అన్యాయం.
- సంపన్నుల బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ), ఫిబ్రవరి 01,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో ఉన్న విమానాశ్రయం నిర్మాణం కోసం అదేవిధంగా మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కోసం కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు జరపకపోవడం జిల్లా ప్రజలను నిరాశకు గురిచేసిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ సాబీర్ పాషా స్పందిస్తూ వ్యవసాయ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాలను పూర్తిగా బడ్జెట్లో పూర్తిగా విస్మరించి రైతులను, నిరుద్యోగులను నిరాశకు గురిచేశారన్నారు. గత ఏడాదికంటే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోసం కేటాయించే నిధుల్లో కోతలు విధించడమేంటని ప్రశ్నించారు. మధ్యతరగతి వర్గాల ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా ఆదాయపన్ను విషయంలో ప్రత్యేకమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్న కేంద్రం అందుకు నిధులు కేటాయించ లేదని, విభజన హామీల ఊసెత్తలేదని, హైదరాబాద్ రీజనల్ రింగు రోడ్డు, మూసి నది ప్రక్షాళన, మెట్రో రైల్ విస్తరణ వంటి వాటికి కేంద్రం నిధులు కేటాయించ కుండా తెలంగాణా రాష్ట్రానికి అన్యాయం చేశారని, నిర్మలమ్మది సంపన్నుల బడ్జెట్, ధనికులు, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాసే బడ్జెట్ మాత్రమేనని సాబీర్ పాషా విమర్శించారు.



# రాజయ్య నగర్ గ్రామంలోని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలనీ ఏర్పాటు చేయాలి.

- గిరిజన విద్యార్థులకు విద్యను అందించడంలో అధికారులు ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరి నశించాలి.
- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 01,**చర్ల మండలం సుబ్బంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రాజయ్య నగర్ గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రేయర్ ఫెలోషిప్ సంస్థ చైర్మన్ కేపి జోస్, జోమోల్ వారి సహకారంతో గ్రామంలో ఉన్న 25 మంది విద్యార్థుల చదువులకు అవసరమైన బ్యాగులు పెన్నులు పుస్తకాలు బోర్డు మరియు తాత్కాలిక ఉపాధ్యాయురాలని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి ఆర్టికల్ 21/ఎ ఉచిత నిర్బంధ విద్య 2009 చట్టం ప్రకారం భారతదేశ ప్రజలందరికీ ముఖ్యంగా ఆరు నుండి 14 సంవత్సరాల బాల బాలికలకు ఉచితంగా విద్యను అందించాలని భారత రాజ్యాంగ చట్టం చెబుతున్నప్పటికీ నేటికీ కొన్ని గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వ విద్య అందడం లేదని అందులో భాగంగా చర్ల మండలంలోని సుబ్బంపేట పంచాయతీలోని రాజనగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లేదని తక్షణమే ఆ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలని ఏర్పాటు చేయాలని ఆ గ్రామంలో ఉన్న విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ అన్నారు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా చదువుకు దూరం అవుతున్న రాజయ్య నగర్ విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకొని ఐపీఎఫ్ ఇంటర్నేషనల్ ప్రేయర్ ఫెలోషిప్ సంస్థ వారు విద్యార్థులు చదువులకు అవసరమైన పెన్నులు పుస్తకాలు మరియు ఉపాధ్యాయురాలని నియమించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ రకమైన కృషిచేసిన ఐపిఎఫ్ సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేశారు స్వచ్ఛంద సంస్థలు స్పందిస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం సరైన పద్ధతి కాదు అని అన్నారు ప్రభుత్వాలా నిర్లక్ష్యం కారణంగా ఉచిత నిర్బంధ హక్కు చట్టం అపహాస్యం అవుతుంది భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రకారం ఆదివాసి ప్రాంతాల్లో ఉచిత నిర్బంధ విద్య ఏర్పాటు చేయవలసి ఉండగా ప్రభుత్వాలు ఆ పనిని విస్మరించి ఆదివాసి బాలబాలికలకు విద్యను దూరం చేస్తున్నారని మండిపడ్డారు ఎన్నో సంవత్సరాల నుంచి ఈ గ్రామంలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు తెలియజేసినప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం దుర్మార్గం అని అన్నారు ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి ఈ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేసి గిరిజన బిడ్డలకు నాణ్యమైన నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్, పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండ కౌశిక్ పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ మరియు ఐపీఎఫ్ సంస్థ నాయకులు వి దానియేలు, హనూక్, జి జాన్ పాల్, ఏ బెన్నీ మరియు గ్రామస్తులు రేగ ఆంధ్రయ , బాయమ్మ , జములు, జోగయ్య, సురేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# గాయత్రి స్కూల్లో విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ.





**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 1.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి హైస్కూల్లో.
విద్యార్థులు ఒకరోజు టీచర్లు అయిన వేల స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా.
విద్యార్థిని విద్యార్థులు, కొందరు సీఎం రేవంత్ రెడ్డి వేషధారణ పాత్రలో, రాష్ట్ర మంత్రివర్యుల వేషధారణలో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాత్రలో మరియు డీఈవో, ఎంఈఓ,హెడ్మాస్టర్, ప్రిన్సిపల్,వివిధ అధికారుల హోదాలలో వేషధారణ పాత్రలో విద్యార్థులు నిమగ్నమైన ఘనంగా జరుపుకున్నారు. మీడియా ద్వారా మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకుంటామని,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ మురళీధర్ రెడ్డి కొ%శీ%త్త%శీ% బిక్షపతి పాలాకుర్లావెంకటేశం, భీమిడి కవిత నవీన్ రెడ్డి దయాకర్ మల్లికార్జున్ సాయి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జెసిబి యూనియన్ అధ్యక్షులుగా. బొడిగె మైసయ్య ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 1.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల%శీ% జెసిబి యూనియన్ అధ్యక్షులుగా బొడిగె మైసయ్య,గ్రామ లింగరాజుపల్లి వారిని ఏకగ్రీవంగా మూడోసారి జెసిబి సభ్యులు ఎన్నుకున్నారు.

ఉపాధ్యక్షులుగా రేగు కొమురయ్య,సెక్రటరీగా కుందారపు నరేష్. కమిటీ సభ్యులు గా, ఓర్సు అంజయ్య, మల్గ బాలరాజు, మల్గ మహేష్, మల్లం వెంకన్న మరియుయూనియన్ సభ్యులు పాల్గొని అధ్యక్షునికి శాలువాతో ఘనంగా సన్మానం చేసే అభినందనలు తెలిపినారు.

# గుండె భద్రంగా వుంటేనే ఆరోగ్యం - పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి ప్రసాద్ రావు




- కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి - నున్నా నాగేశ్వరరావు
- కాలుష్యం ద్వారా పెరుగుతున్న స్కిన్ ఎలర్జీలు - ప్రముఖ చర్మ వ్యాదుల డాక్టర్ కందుల రాధిక రాణి...

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం కాపాడుకోవాలంటే ముందు అత్యంత కీలకమైన గుండె ఆరోగ్యకరంగా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిమ్స్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్, ప్రముఖ హార్ట్ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచించారు.గత ఎనిమిది సంవత్సరాలుగా బోడిపూడి విజ్ఞాన కేంద్రం, మరియు %జూవీ% పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో
ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. మెడికల్ క్యాంపులో 200 మంది పేషెంట్లకు హార్ట్ కు సంబంధించిన %జుజ+% ఉచితంగా తీయించి డాక్టర్ దాసరి ప్రసాద్ రావు సూచనలు సలహాలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హార్ట్ ఎటాక్ వస్తే ఖరీదైన ఆపరేషన్ గా భావించారని ఇప్పుడు ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ వైద్యం ద్వారా తక్కువ ఖర్చుతో ఆపరేషన్ లు చేయడానికి వీలు ఏర్పడింది అని పేర్కొన్నారు. పేదలకు పూర్తిగా వైద్యం అందించాలని కోరికతో తాను నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ గా వున్నపుడు పేషెంట్లు కోసం మౌలికమైన సౌకర్యాలు కోసం ప్రయత్నం చేశాను అని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆహారం తీసుకొన్న తర్వాత కచ్చితంగా ఆహారం జీర్ణం కావడానికి వ్యాయామం చేయాలని కోరారు. రోజూ వారీ పనిలో భాగంగా వ్యాయామం వుండే విధంగా చూసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో %ఏజూఎ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు.ఈ మెడికల్ క్యాంపు కు మరో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ స్కిన్ డాక్టర్ కందుల రాధిక రాణి మాట్లాడుతూ సమాజం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చర్మ వ్యాదులు ఎదుర్కొనే వారి సంఖ్య బాగా పెరిగింది అని, రానున్న కాలంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచించారు. నగరాల్లో కాలుష్యం పెరగటం వల్ల కూడా శరీరంపై చర్మ వ్యాదుల ప్రభావం పడుతుందని, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా స్కిన్ ఎలర్జీలను ఎదుర్కోవచ్చు అని తెలిపారు.
ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ తదితర అనారోగ్య సమస్యలకు డాక్టర్ లు పరిక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. మరియు కంటి, చెవి,ముక్కు గొంతు, అలాగే చర్మవ్యాధులకు పరిక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ చీకటి భారవి , డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ జి.రాజేష్, పార్టీ ఖమ్మం, పాలేరు డివిజన్ కార్యదర్శిలు వై.విక్రమ్, బండి రమేష్,నాయకులు వై.శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, %వీ% సుబ్బారావు , %ాఖ% అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, పగడాల నాగేశ్వరరావు, శ్రీదేవి , నర్రా రమేష్, శివనారాయణ, పామర్తి వాసు, కళ్యాణం నాగేశ్వరరావు , పి కృష్ణ రావు, పి వాసు , స్వామి, జె వెంకన్న బాబు, %ఎష్ట్ర% భద్రం, డి వీరబాబు, నాగరాజు , తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలి

- మండల అధ్యక్షులు బాధ్యానాయక్



**సీ కే న్యూస్ చేగుంట:** శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలని మండల అధ్యక్షుడు బద్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,నేడు శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద మండల ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు,
ఈ సందర్భంగా బద్యనాయక్ మాట్లాడుతూ భారతదేశంలోని దాదాపు 18 కోట్ల జనాభా కలిగిన గిరిజనులకు ఒక ప్రత్యేక సెలవు దినం ఉండాలనే ఉద్దేశంతో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.
కేంద్ర ప్రభుత్వమే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించి,గిరిజన భాష అయినటువంటి గోర్, బోలిని అధికార భాషగా గుర్తించి 8 వ షెడ్యూల్డ్ లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.
ఈ సమావేశంలో బద్య నాయక్, ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు హరిచంద్ నాయక్, చక్ర సింగ్ నాయక్, జైల్ సింగ్ నాయక్ , సుభాష్ నాయక్,శంకర్ నాయక్, శేఖర్ నాయక్, ఉమ్లా నాయక్, రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలమ్మది సంపన్నుల బడ్జెట్

-ఉపాధి, వ్యవసాయ రంగాల పట్ల ఉదాసీనత
-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 – 26 కేంద్ర బడ్జెట్ సంపన్నుల బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ మరోసారి ధనిక, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాశారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. అంకెల గారడీ చేసిందని ఆయన తెలిపారు. కేంద్ర బడ్జెట్పై స్పందిస్తూ శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగి ఉపాధి లేక యువత దేశానికి భారమవుతున్న దశలో ఉపాధి రంగాలను పూర్తిగా విస్మరించారని ఆయన తెలిపారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో నిరుద్యోగం గననీయంగా పెరిగిందని పెరిగిన నిరుద్యోగానికి తగిన రీతిలో ఉపాధి కల్పన లేదన్నారు. అసలు ఉపాధి కల్పన ఊసెత్తలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ దేశంలో 50 శాతానికి పైబడి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి వ్యవసాయ రంగం పట్ల ఉదాసీన వైఖరి అవలంభించారన్నారు. ప్రతి బడ్జెట్లోనూ వ్యవసాయ రంగానికి కేటాయింపులు జరపడం దానిని ఖర్చు చేయకపోవడం అలవాటుగా, బిజెపికి అనవాయితీగా వస్తుందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను నిలువరించే ఏ చర్య బడ్జెట్లో లేదని ఇది సంపన్నులను మరింత సంపన్నులుగా పేదవాడిని మరింత పేదవానిగా మార్చే బడ్జెట్ అని హేమంతరావు స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్య, వైద్యం, గ్రామీణ పేదలకు అవసరమైన గ్రామీణ ఉపాధి హామీ పథకం మొదలైన వాటికి నామ మాత్రపు కేటాయింపులు చేశారని ఆరోపించారు. బీమా రంగంలో నూరు శాతం ఎఫ్ డి ఐలను ఆహ్వానించడం ద్వారా ప్రైవేటు రంగానికి మోడీ సర్కార్ తలొగ్గినట్లు అయిందని దీనితో పబ్లిక్ సెక్టార్ పూర్తిగా దెబ్బతింటుందని ఆయన తెలిపారు. ధరల నియంత్రణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదని దీనితో పేదలు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. తెలంగాణ పట్ల రాజకీయ వివక్ష ప్రదర్శించారని హేమంతరావు తెలిపారు. ఒక రాష్ట్రంగా పరిగణించకుండా కక్ష సాధింపు ధోరణిని అవలంభించారని ఇది కేవలం బిజెపి రాజకీయ అవసరాలు, మోడీ అనియయుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని హేమంతరావు తెలిపారు.



# ద్రౌపతి ముర్మ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్య తీసుకోవాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 01,** భారత దేశ ప్రథమ పౌరురాలైన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాహుల్ గాంధీ రాష్ట్రపతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు లింగంపల్లి రమేష్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రపతి అయిన ఒక ఆదివాసి మహిళను అనుచిత వ్యాఖ్యలతో మనోవేదనకు గురి చేసినందుకు గాను వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భారతదేశ అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తిని అవమానపరిచి నందుకు సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి భారత దేశ పౌరసత్వాన్ని వెంటనే రద్దు చేయాలని ఇట్టి విషయాన్ని అత్యంత న్యాయస్థానం సుమోటాగా స్వీకరించి తగు విచారణ జరిపించి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రానున్న కాలంలో ఇలాంటి సాహసం ఎవరు చేయకుండా ఉండేలా శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రైవేటీకరణకు ఊతమిచ్చిన బడ్జెట్

-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రైవేటీకరణకు ఊతమిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. శనివారం బడ్జెట్పై సిపిఐ జిల్లా సమితి పక్షాన ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నూటికి నూరు శాతం బీమా సహా పలు రంగాల్లో ఎఫ్ డి ఐలను ఆహ్వానించడమంటే ప్రైవేటీకరణకు నూటికి నూరు శాతం సహకరించినట్లేనని ఆయన తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సంపన్న వర్గాలకే కొమ్ము కాస్తున్నారని, సంపన్నులను మరింత సంపన్నులుగా మార్చే బడ్జెట్ను ప్రవేశపెట్టారని శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సైతం అదే రీతిలో ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. నిరుద్యోగం పెరిగి ఉపాధి వనరులు వట్టిపోయిన నేపథ్యంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కానీ, ఉపాధి వనరులను పెంచేందుకు కానీ బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు లేకపోవడం శోచనీయమని ఇది పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్గా సురేష్ అభివర్ణించారు. వ్యవసాయ రంగాన్ని, పేదలను పూర్తిగా విస్మరించారని వ్యవసాయ కూలీల నేపథ్యంలో వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకానికి -మోడీ సర్కార్ తూట్లు పొడుస్తుందని సురేష్ తెలిపారు. ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని మరోసారి విస్మరించారని మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలకు కార్పొరేట్లపై ఉన్న ప్రేమ రైతులపై, యువతపై, గ్రామీణ కూలీలపై లేదన్నారు. బడ్జెట్లో ఉన్న లోటు భవిష్యత్తు అప్పుల భారతాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రం ఆవిష్కరణ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 1.వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. వలిగొండ పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో కుంభం పౌండేషన్ ఆధ్వర్యంలో, కుంభం కీర్తి రెడ్డి సహకారంతో మండల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రజలు ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య సేవలు అందుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో

ఉక్కుర్తి. స్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు.

కల్యూరి హరికృష్ణ సోషల్ మీడియా కన్వీనర్.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.



సి కి న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 1.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మన భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో బండారి శ్రావణి తండ్రి జంపయ్య కి 29,500 రూ" సీఎం రిలీఫ్ ఫండ్ చేపించటం జరిగింది. ఈ రోజు వారికి వలిగొండ పట్టణంలో నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుంభం వెంకటపాపిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, మండల సీనియర్ పార్టీ నాయకులు బత్తిని లింగయ్య,సత్యనారాయణ, చిలుకూరి సత్తి రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ తిరుపతయ్య,మచ్చగిరి గుట్ట ధర్మకర్త అమరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సాయి,రవీందర్ మైసోళ్ళ యాదగిరి,కీర్తి రమేష్, మైసోళ్ళ వినోద్,వెంపటి మచ్చ గిరి, ఎదురుగట్ల రవి తదితరులు పాల్గొన్నారుల

## వన్ టౌన్ సీఐ జి డి బాబు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాలు తనిఖీ



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 01 : ఈరోజు ఇన్స్పెక్టర్ జి డి బాబు ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేయడం జరిగింది. అనుమానంగా తిరుగుతున్న వ్యక్తులను ప్రశ్నించడం జరిగింది. అనవసరంగా రోడ్లమీద తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని. ప్రజాశాంతికి భంగం కలిగించి విధంగా ఎవరైనా వ్యవహరించుతే చట్టపరంగా వారి పైన తీవ్రమైన చర్యలను. తీసుకుంటామని ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జి.డి. బాబు హెచ్చరించడం జరిగింది.

# కేంద్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీకే పరిమితం : రఘురాం రెడ్డి



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

ఢిల్లీ లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీగా ఉంది తప్ప.. ఆచరణలో ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత ప్రధాన పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను కేంద్రం విస్మరించిందని అన్నారు.ఇటీవలే.. కేంద్ర ప్రత్యేక బృందం ఇక్కడ సర్వే నిర్వహించినప్పటికీ కనీసం ఆ ప్రస్తావనే తెలేదని అన్నారు.దక్షిణ అయోధ్య అయిన భద్రాచలానికి కేంద్ర ప్రభుత్వం కనీస నిధులు కేటాయించకపోవడం విస్మయానికి గురి చేసింది.జాతీయ స్థాయిలో.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ ).. పరిశ్రమలు విస్తృతంగా ఉన్న.. హైదరాబాదుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ (ఏఐ) సెంటర్ ప్రకటించాలని.. 2023 తర్వాత ప్రతిపాదన చేసినప్పటికీ.. దానిపై కూడా స్పష్టత ఇవ్వలేదు.ఇక క్యాన్సర్ సెంటర్, బ్రాడ్బ్యాండ్ కనెక్టివిటీ గురించి కేంద్ర ఆర్థిక మంత్రి ప్రస్తావన తెచ్చినప్పటికీ.. మళ్లీ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే నడుస్తాయనడంలో.. ఇటుకేమిటో అర్థం కావడం లేదు.కేంద్ర ఆర్థిక మంత్రి మాట్లాడిన ప్రసంగంలో.. కేటాయించిన నిధుల్లో దీనిపైనా స్పష్టత ఇవ్వలేదు.ఏడు కోట్ల మందికి క్రెడిట్ కార్డులు ఇస్తామని ప్రకటించారు కానీ.. ఈ విశాల దేశంలో అర్హులు అంత తక్కువ మందే ఉన్నారా అని నేను ప్రశ్నిస్తున్న.కేవలం బీహార్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని.. అక్కడ మెప్పు పొందేందుకు.. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాత్రమే ఈ బడ్జెట్ను రూపొందించినట్లు అనిపిస్తోందన్నారు. ఉద్యోగులకు రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం బాగున్నప్పటికీ.. పూర్తిస్థాయిలో విశ్రాంత ఉద్యోగుల గురించి పట్టింపు కనిపించలేదని మండిపడ్డారు.

## మండి రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా

- టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్
- మండి వాసులకు మద్దతుగా నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగచెర్ల మేకల మండిలో మేకల రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున్న తరలి వెళ్ళి వారికి సంఫీభావం తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేకల మండిలో గత 25 సంవత్సరాలుగా ఎన్నో సమస్యలు ఉన్న డబ్బులు ధ్యేయంగా కాంట్రాక్టర్ పట్టించుకోవడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. మొన్నటితో కాంట్రాక్టర్ ముగియడంతో అధికారులు మండికి తాళాలు వేయటంతో మండినే నమ్ముకొని ఉన్న కార్మికులు,రైతులు,కటింగ్ వాలాలు అందరూ ఆందోళన చెందటంతో మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ మేరకు అధికారులతో మాట్లాడి ప్రస్తుతం సమస్యను పరిష్కారించి తాళాలు తెరిపించారు.ఈ సమస్య శాశ్వత పరిష్కరించేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఎందరికో సహాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్న "జాంబవవాసులం" గ్రూప్...

- జాంబవవారసులం గ్రూపు ఆర్థిక చేయూత
- ప్రమాదవశాత్తు చనిపోయిన కొలికపోగు సోమయ్య కుటుంబానికి 75 వేలు ఆర్థిక సహాయం



సికే న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం, ఫిబ్రవరి 1 : ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ సాయం చేస్తూ ఎందరికో బాసటగా నిలుస్తున్న జాంబవవారసులం గ్రూపు. ప్రమాదవశాత్తు మరణించిన సోమయ్య కుటుంబానికి శనివారం జాంబవ వారసులం గ్రూపు సభ్యులు తమ గ్రూపు సభ్యులు ద్వారా సేకరించిన 75 వేల రూపాయలను అందజేశారు.

వివరాల్లోకెళితే... ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపోగు సోమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించటం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. సోమయ్య జాంబవవారసులం గ్రూపులో సభ్యుడుగా ఉండటంతో ఆ గ్రూపులోని సభ్యులు అందరూ కలిసి తలా కొంత జమచేయగా వచ్చిన 75,000 రూపాయలను కల్లూరు లోని యూనియన్ బ్యాంక్ లో సోమయ్య కూతురు కొలికపోగు శ్రీతపస్వి పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేయటం జరిగింది. అట్టి బాండ్ పేపర్ ను శనివారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో తహశీల్దార్ కోట రవికుమార్ చేతులమీదుగా సోమయ్య కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమయ్య కుటుంబ సభ్యులతో పాటు బొజ్జ గంగన్న, పేరెల్లి శ్రీను, కిన్నెర వెంకటేశ్వర్లు, తోటపల్లి జీవన్, కంచర్ల కర్నాకర్, కనకం సైదులు, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, నెమలి కిషోర్, గురిజాల నరేష్, దాసరి చంద్రశేఖర్, తోళ్ల శ్రీను, పరిమల రాము, కోట జగదీష్, కాంపాటి ప్రభుదాస్, బాలమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మార్కండేయ మహర్షి జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం



సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ బాలాజీ నగర్ మార్కెట్ గల్లీలో శ్రీ మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శ్రీ మార్కండేయ మహర్షి యొక్క అభిషేకం,అలంకరణ మరియు అర్చన,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులకు శివయ్య, మరియు మార్కండేయ మహర్షి యొక్క ఆశీస్సులు దీవెనలు లభించాలని కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, ఆలయ కమిటీ చైర్మన్ రంగుల శంకర్ నేత, ఆలయ కమిటీ వైస్ ప్రెసిడెంట్లు,దాచ శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, కొంపల్లి సురేష్, వంగ బాలాజీ, వీరబత్తిని బాలకృష్ణ,మ్యాన శ్రీకాంత్, గణపురం రాజశేఖర్ విటోబ,బింగి విటలేశ్వర్,క్యాషియర్లు పెంట సదానంద్ ,పాషికంటి రాజేంద్రప్రసాద్, జనరల్ సెక్రెటరీ గంజి ధనుంజయ్, నోముల సాయినాథ్ మ్యాన శ్రీనాథ్,చంద్రశేఖర్, మరియు ఆలయ కమిటీ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మళ్లీ సర్వే చేశాకే ఇందిరమ్మ ఇండ్లు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 01,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం మరో సారి సర్వే చేపట్టనుంది. ఇటీవల గ్రామ సభల్లో వచ్చిన అభ్యంతరాలు, కొత్తగా వచ్చిన దరఖాస్తులను మళ్లీ పరిశీలించాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారుల కు హౌసింగ్? కార్పొరేషన్? ఎండీ ఆదేశాలు జారీ చేశారు.




**మూడు కేటగిరీలుగా దరఖాస్తులు**

ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు మూడు కేటగిరీలుగా విభజించారు. ఎల్?%-%1 లో సొంత స్థలం ఉండి ఇల్లు లేనివాళ్లు, ఎల్?%-%2 లో స్థలం, ఇల్లు రెండూ లేని వాళ్లు, ఎల్?%-%3లో అద్దె/రేకులు/పెంకుటిళ్లలో ఉన్నవారిని చేర్చారు. ప్రస్తుతం ఎల్?%-%1 విభాగంలో ఉన్న దరఖాస్తుదారులకు ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఉచిత కంటి వైద్య శిబిరం మండల ప్రజల వినియోగించుకోవాలి.



సీకే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 1

గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి మీడియా ద్వారా మాట్లాడుతూ

ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వలిగొండలో %గ్లానూ% హై స్కూల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కావున మన వెలువర్తి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు. ఇంతకుముందు ఆపరేషన్ చేయించుకున్న వారు పాత బొమ్మల చిట్టిని డిశ్చార్జి పత్రం తీసుకుని రావలెను. ప్రయాణ సౌకర్యం ఉచితం, హాస్పటల్ వారు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నారు. కావున మన గ్రామ ప్రజలు కంటి సమస్య ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగ లరు.

శిబిరం వద్దకు వచ్చేవారు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్, తీసుకుని రాగలరని కోరినారు.

## మలబార్ గోల్డ్ లో "బ్రైడల్ జువెలరీ షో"

- 10 రోజులపాటు ప్రత్యేక ప్రదర్శన
- భారీగా తగ్గింపు ధరలు



సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం ఫిబ్రవరి 1: ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షో'ని మలబార్ గోల్డ్ %ఽ% డైమండ్స్, ఖమ్మం షోరూంలో ప్రారంభించారు. ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో 01 ఫిబ్రవరి నుండి 10 ఫిబ్రవరి, 2025 వరకు కొనసాగుతుంది. భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి.

కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. అంతే కాకుండా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది ఇందులో భాగంగా భారత దేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూములలో ఒకే ఉత్తమమైన ధర వినియోగదారులకి అందించడం జరుగుతుంది. అని నిర్వాహకులు తెలియజేసారు

షోరూం మేనేజర్ ఎర్రబోయిన రామారావు, స్టోర్ హెడ్ ఎం విష్ణు మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక ఆఫర్లో దాదాపు 25% తగ్గింపు ధరలతో బ్రైడల్ జువెలరీ షోలో అమ్మకాలు సాగిస్తామన్నారు. బ్యూటీషన్ ప్రియాంక, బ్యాంకు ఉద్యోగిని సౌజన్య, తదితరులు పాల్గొన్నారు

# రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ ఎల్ బి నగర్ మరియు ఉప్పల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాలను సందర్శించిన కమిషనర్



సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు విభాగాల అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపిఎస్ గారు ఈ రోజు ఎల్.బి నగర్ లోని రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ కార్యాలయాలను మరియు ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు.ఈ సందర్భంగా ఐటి సెల్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి, రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను అందించడంతో పాటు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, 100 డయల్ వంటి అత్యవసర సేవల అమలులో ఐటి సెల్ పోషిస్తున్న పాత్రను అభినందించారు. ఐటి సెల్ కార్యాలయంలోని సోషల్ మీడియా మరియు ఇతర విభాగాల స్టాఫ్ పనితీరు సమీక్షించారు. సీసీటీవీల అవసరాన్ని ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, వాటి నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల వద్దకు పోలీసులు మరింత త్వరగా చేసుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, నూతన విధానాలను రూపొందించాలని సూచించారు.


ఎస్ఓటీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. రాచకొండ పరిధిలో డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను, మరియు అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ ముఠాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సూచించారు. ఇతర దేశాల నుండి వచ్చిన శరణార్థులు మరియు ఇతర రాష్ట్రాల నుంచి పని కోసం భారీగా హైదరాబాద్ నగరానికి వస్తున్న వివిధ కార్మికులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ రోజు ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ గారు స్టేషన్ లోని రికార్డులనుపరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటీ అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్, ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలవరం ఎత్తు పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయం తో భద్రాచలానికి ముంపు ప్రమాదం.

సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 01,పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎత్తు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భద్రాచలం కు ముంపు ప్రమాదం పెరిగిందని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. గతంలో 39.28 మీటర్లు ఎత్తులో నీటి నిల్వ ఉండే విధంగా ఉన్న ప్రాజెక్టు డిజైన్ ను ప్రస్తుతం 41.15 మీటర్ల ఎత్తున నీటి నిల్వ ఉండే విధంగా ఆమోదం తెలిపిందని, దానికి అనుగుణంగా పోలవరం వ్యయం అంచనా పెంచిందని, ఇది భద్రాచలం ప్రాంతానికి ముంపు ప్రమాదం పెరిగే అవకాశం ఉందని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తక్షణమే రీ సర్వే చేయించాలని ఆయన పేర్కొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోండి

● కుతుంబాక సునీల్ కుమార్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు సమర్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పి.జి.డి.సి.ఎ కోర్స్ ద్వితీయ బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు . 25 మంది మహిళలకు కంప్యూటర్ కోర్స్ నందు ఉచితంగా శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించనున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాయత్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కుతుంబాక సునీల్ కుమార్ , సమర్తానం ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర కో.ఆర్డినేటర్ నల్లపు శ్రావణ్ కుమార్ లు పాల్గొని ప్రసంగించారు . ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య చాలా అవసరమని కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికే మల్టీ నేషనల్ కంపెనీ లో ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని అన్నారు . రానున్న రోజుల్లో విదేశాలకు వెళ్ళవలసిన అవసరం లేదని పట్టుదల , కృషితో పాటు కష్టపడగలిగే వారికి మన రాష్ట్రంలోనే ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు . ఈ సందర్భంగా నల్లపు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మొదటి బ్యాచ్ లో 50% మంది ఉద్యోగంలో చేరడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని మహిళలు దీనిలో తక్కువ కాదు అని నిరూపించాలని ఆశించారు . అనంతరం విద్యార్థులకు బ్యాగులు, మెటీరియల్, నోట్స్ లు ఉచితంగా అందించారు . ఈ కార్ర్యమంలో తెలంగాణ గ్రాడుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ , కోశాధికారి అవులూరి సౌమ్య , సీనియర్ అధ్యాపకులు సారిక ఉపేందర్ , వెర్సటైల్ ఐటి సొల్యూషన్స్ మేనేజర్ కల్లెపు అఖిల , సభ్యులు జర్పుల సురేష్ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు .

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్



( సీ కే న్యూస్) చేగుంట:మెదక్ జిల్లా, చేగుంట మండలంలోని వల్లాబాపూర్ గ్రామానికి చెందిన బత్తుల కొమరయ్య 30 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అందించడం జరిగింది. వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రజా ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మోజమిల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, గ్రామ అద్యక్షులు మల్కయ్య, నార్సింగ్ మండల ఫిషర్మెన్ సుధాకర్, అంచునూరి రాజేష్, జానీ భాయ్, వాసు నాయక్, ఇమ్రాన్, మహేష్ పాల్గొన్నారు.

# శ్రీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవా సమితి ఆధ్వర్యంలో. పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 1. తేదీ'31-1-2025"శుక్రవారం వారం రోజున కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకి శాల పరమేశం మరణించడం జరిగింది.

వారి కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవా సమితి సభ్యులు మాజీ సర్పంచ్ నరసయ్య గూడెం తుమ్మల దామోదర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సేవా సమితి గౌరవాధ్యక్షులు బండారు నరసింహారెడ్డి తుమ్మల శ్రీనివాస్ వలిగొండ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి తుమ్మల సంతోష్ కుమార్ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల సత్యనారాయణమచ్చ గిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ అరూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడితల లక్ష్మయ్య సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్ ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల అంజయ్య హై స్కూల్ మాజీ చైర్మన్ జినుకల మల్లేశం యూత్ కాంగ్రెస్ నాయకులు మర్రి నాగరాజు వెలిమినేటి సంతోష్ బత్తిని వెంకటేశం కొయ్య గురి మధు మీసాల మత్స్యగిరి మీరే మహేష్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది

# కసాన్ పల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

( సీ కే న్యూస్ ) చేగుంట : మెదక్ జిల్లా, చేగుంట మండలంలోని కసాన్పల్లి గ్రామంలో శనివారం నాడు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ చికిత్స వైద్య శిబిరం నందు సుమారుగా 50 పశువులకు వైద్యం అందించారు. ఈ సందర్భంగా పశువుల వైద్యాధికారి కావ్య వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. పశువులు అనారోగ్యానికి గురైతే నాటు వైద్యం చేయించకుండా, పశు వైద్య సిబ్బందికి సమాచారం ఇచ్చి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల పశు వైద్యాధికారి డా కావ్య, గోపాలమిత్రా సూపర్ వైజర్ సత్యనారాయణ, గోపాలమిత్ర ప్రశాంత్ కుమార్, ఫజల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి :ములుగు జిల్లా వాజేడు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన వాసం నాగలక్ష్మి ఇటీవల ద్విచక్ర వాహనం పై నుండి కింద పడి తలకు తీవ్రంగా గాయం కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ పదివేల రూపాయలు వాసం నీలాద్రి కి అందజేయడం జరిగింది. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలియజేశారని వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల వాసు బాబు మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజావలి తల్లడి నాన్న బాబు చెన్నం స్వామి అనుముల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

# లక్ష కట్టు - కోటి రూపాయల ఇల్లు పట్టు



అదృష్టం వరిస్తే లక్ష రూపాయలకే కోటి రూపాయల ఇల్లు మీ సొంతం

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఓ సామాన్యుడు కోటి రూపాయల ఇల్లు కొనుగోలు చేయడం అనేది దాదాపు అసాధ్యం.అటువంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్నారు ఖమ్మం లో ఉన్న శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు.కేవలం లక్ష కే ఆ అదృష్టం వరించనుంది.లాటరీ పద్ధతిలో లక్ష కట్టిన వారికి కోటి రూపాయల ఇల్లు సొంతం కాబోతుంది. ఇంతటి సువర్ణ అవకాశాన్ని అందించబోతోంది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్.

లక్ష కట్టు - కోటి రూపాయల ఇల్లు పట్టు

ప్రస్తుతం ఖమ్మంలో వినిపిస్తున్న హాట్ టాపిక్ ఇదే...

రియల్ ఎస్టేట్ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్.డాక్టర్ కుంచపు రాంబాబు గారి ఆలోచనలో నుంచి జాలువారిన ఈ నినాదంతో ఎంతోమంది సామాన్యులకు కోటీ రూపాయల %+%o1 ఇల్లు సొంతం కానుంది.అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రతి సామాన్యుడు తన కలల భవనము ను సొంతం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశాడు.దానికి కేవలం లక్ష రూపాయలతో కూపన్ కొనడం మాత్రమే.ఇంటి నిర్మాణం జరిగిన ప్రాంతంలో ఉన్న రేటును బట్టి కోటి రూపాయల ఇంటికి లక్ష రూపాయలతో కూపన్ కొని 100 కూపన్ లు కాగానే లైవ్ లో ప్రజలు,ప్రముఖుల సమక్షంలో లాటరీ పద్ధతుల్లో గెలిచిన వారికి సన్మానం చేసి మరీ ఆ కలల ఇంటిని బహూకరిస్తామని తెలిపారు.వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు 70 లక్షల పైన కూడా ఇల్లు నిర్మించి,ఇదే పద్ధతిలో బహుకరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.ఖమ్మం నగరానికి అతి చేరువలో ఉన్న రఘునాధపాలెం మండలం పోలీస్ స్టేషన్ ఎదురుగా సకల సౌకర్యాలతో ఈ వెంచర్ ఉంటుందని,ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఈ వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఈ స్కీమ్ లో రాయితీ కూడా ఉంటుందని తెలిపారు.

నేటి మీ తెలివైన నిర్ణయమే రేపటి మీ పిల్లల బంగారు భవిష్యత్తు అని అన్నారు.

# డిబ్లాక్ నుంచి బాడీ లారీలకు బొగ్గు ఇవ్వాలని జిఎంకు వినతి



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 01,ఇల్లందు సింగరేణి జెకె పై ఓసి డిబ్లాక్, వే బ్రిడ్జి దగ్గర పనిచేస్తున్న 72 మంది కాటా కార్మికులకు, ఇల్లందులో బొగ్గు లేకపోవడం వలన కార్మికులు పరిస్థితి దీనావస్థకు చేరిందని తెలుపుతూ ఏఐటీయూసీ, టీయుసిఐ, జాయింట్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఇల్లందు జిఎం వీసం కృష్ణయ్యకి వినతిపత్రం అందజేశారు. బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ హైమద్, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు షేకియాకుబ్ షావలి దేవరకొండ శంకర్లు జీఎంకు వివరిస్తూ ఇల్లందులో ఓపెన్ కాస్ట్ బొగ్గు లేకపోవడం వలన, జెకె 5 ఓసి వేబ్రిడ్జి నుండి, బాడీ లారీలకు బొగ్గులోడు లేకపోవడం వలన, ఈ లారీలపై ఆధారపడే మూడు షిఫ్ట్ లలో పని చేసే 72 మంది కార్మికులతో పాటు కోల్ ట్రాన్స్పోర్ట్ గుమస్తాలు డ్రైవర్లకు ఉపాధి లేక అడ్డమీది కూలీలుగా వలస పోయారన్నారు. జిఎం జోక్యం చేసుకొని, ఇల్లందు డి బ్లాక్ నుండి బొగ్గు యాక్షన్ లో పెడితే షిఫ్ట్ రెండు లారీలు లోడ్ ఇస్తే కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు. జిఎం సానుకూలంగా స్పందిస్తూ మార్చి వరకు ఇల్లందులో బాడీ లారీలకు బొగ్గు ఇచ్చే విధంగా బొగ్గు యాక్షన్ లో పెడతామని తెలియజేశారు. కార్మిక నాయకులతో వచ్చిన ఖాటా కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ జిఎంకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు బంధం నాగయ్య, పాయం వెంకన్న, నెల్లి కొమరయ్య, షేక్ యాకుబ్ పాషా, వెంకన్న, కృష్ణ, సైదులు పాల్గొన్నారు.

# (జక్కుల నరసింహ సౌజన్యంతో 5000 ఆర్థిక సహాయం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 1.ఆరూరు గ్రామం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లాలితేదీ 31-1-2025"శుక్రవారం రోజున అకస్మాత్తుగా మరణించిన సుంకిశాల పరమేశ కుటుంబానికిఆర్థిక సాయం అందజేసిన జక్కుల లక్ష్మయ్య సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మాజీ ఎంపీటీసీ పోలేపాకన చంద్రయ్య మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది

## టీటీడీ చైర్మన్ బిటి నాయుడు ని కలిసిన గవర,కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్లు.



**అనకాపల్లి సీ కే న్యూస్ ఫిబ్రవరి 1:** తిరుముల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి. టి నాయుడు ని వారి ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ లు శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలుసుకొని టీటీడి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాటలాడతూ 2015-2016 అప్పటి అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులు తో టీటీడి దేవస్థానం నుంచి రు "5 కోట్లు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారు దేవస్థానం అభివృద్ధి కి మంజూరు
చేశారని చెప్పారు.అయితే కొన్ని కారణాల వల్ల కోర్ట్ లో వుందని ప్రస్తుతం అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారు దేవస్థానం పుననిర్మాణం లో ఉన్నదని కూటమి ప్రభుత్వం లో అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ,ఎంపీ సీఎం రమేష్ అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారు పండుగను రాష్ట పండుగ గా చేసేందుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు.

ఇటువంటి సమయం లో టీటీడీ నుంచి చైర్మన్ గా సహాయ సహకారాలు అందించాలని అభ్యర్థించారు.పీవీజీ కుమార్ మాటలాడతూ మాడుగుల నియోజకవర్గం లో టీటీడీ నుండి కల్యాణమండపం ఏర్పాటకు కృషి చేయాలని కోరారు. నూకాంబిక అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని టీటీడీ చైర్మన్ చెప్పినట్లు తెలిపారు.

## సబ్బవరపు పైడం నాయుడు కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన పంచకర్ల ప్రసాద్.



**పరవాడ సీ కే న్యూస్: ఫిబ్రవరి 1:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును జనసేన పార్టీ మండల ఇన్చార్జ్ పంచకర్ల ప్రసాద్ బాధితునికి శనివారం ఉదయం అందజేశారు. పరవాడ గ్రామానికి చెందిన సబ్బవరపు పైడం నాయుడు అనారోగ్యం బారిన పడడంతో అతని కుటుంబ సభ్యులు ఖర్చుతో కూడిన వైద్యం చేయించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహకారం అందజేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును అభ్యర్థించారు. దీంతో బాధితుని దరఖాస్తు పరిశీలించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ "3,60,000 వేలు నగదును మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును పైడం నాయుడు దంపతులకు అందజేశారు. చెక్కు మంజూరు చేయడంలో సహకరించిన తనతోపాటు పదో తరగతి చదువుకున్న క్లాస్మేట్ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగుడి రామ గోవిందరావు, పైలా రాము, ఎమ్మెల్యే పంచకర్లకు, సహచర పూర్వ విద్యార్థులకు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడుకు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు తదితరులకు ఈ సందర్భంగా పైడం నాయుడు దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహచర పూర్వ విద్యార్థులు, స్థానిక ఉమ్మడి కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గొండుపాలెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెకర్ విజయ క్రిష్ణన్



**కె.కోటపాడు సీ కే న్యూస్** :మాడుగుల నియోజక వర్గం కె.కోటపాడు మండలం గోండుపాలెం గ్రామం రామలయం వీధిలో శనివారం ఉదయం 6 గంటల కే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పూర్తిగా అంగవైకల్యం చెందిన వ్యక్తి కి వితంతువులకు, వృద్దులకు ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సచిదేవి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. పూర్ణిమ దేవి, కె.కోటపాడు మండలం ఎమ్.పి.డి.ఓ. సాంబశివరావు, తహసీల్దార్ రమేశ్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి విద్యుత్ డిమాండ్ మేరకు థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి.

**రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా జరగాలి.**

**17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి**

**నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలి.**

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 1,** పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడాని కి అవకాశం ఉంటుందన్నారు.
శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తోండటం తో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు.
కర్ణాటక పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని, అలాగే సింగరేణి తో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని, అలాగే ప్రతీ కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత, రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.
సమావేశంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం (మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# సిజన్ల వారీగా కాయగూరల కున్న గిరాకీని బట్టి రైతులు కూరగాయల పంటలను సాగుచేయ్యాలి





**● కాయగూరల క్లస్టర్ గా ఎంపికైన కె.సంతపాలెం గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**కె.కోటపాడు, సీ కే న్యూస్ ఫిబ్రవరి 01:**
సీజన్ల వారీగా కాయగూరలకున్న గిరాకీని బట్టి, గిట్టుబాటు రేటును అనుసరించి ఆయా సీజన్లలో సరఫరా చేసేలా రైతులు కూరగాయల పంటలను సాగుచేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. కాయగూరల క్లస్టర్ గా ఎంపికైన కె. కోటపాడు మండలంలోని కె.సంతపాలెంను శనివారం ఉదయాన్నే ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాలలో ఏ నెలలో ఏ ఏ కాయగూరలను సాగుచేశారు. మార్కెట్లో ఆ కాయగూరలు ఎంత రేటుకు అమ్ముడయ్యాయనే వివరాలను అధికారులు సేకరిస్తారన్నారు. కె. సంతపాలెంలో కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయాలన్న రైతుల విజ్ఞప్తిని విలేకరులు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లగా కాయగూరల పంటల దిగుబడి, వాటి రాబడిని అనుసరించి అవసరం మేరకు గ్రామంలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అంతకుముందు గ్రామంలో సాగులో ఉన్న టమోటా, కాలీఫ్లవర్, మిరప, బరబటి, ఆనప, బ్రోకొలి, బొప్పాయి పంటలను కలెక్టర్ పరిశీలించారు. పంటల సాగు విస్తీర్ణం, వ్యయం, దిగుబడి తదితర వివరాలను రైతులు అర్.వి.ప్రభాకర్, చల్లా సింహాద్రినాయుడు, వాకాడ చిన్న, తమటపు ఎర్రినాయుడు, పైల ఎర్రినాయుడు తదితరులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉద్యాన పంటల సాగు వివరాలను జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ప్రభాకరరావు ఆమెకు వివరించారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.పూర్ణిమాదేవి, తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ సాంబశివరావు, ఈ.ఓ.పి.ఆర్డి రమణి, మండల ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు కిరణ్మయి, సోమశేఖర్, మండల ఇంజనీరింగ్ అధికారిణి సుమతి, ఐసిడిఎస్ సీడీపీఓ మంగతాయారు, ఎంఈఓ ప్రసాద్, ఏపీ ఈపీడీసీఎల్, ఆర్డబ్ల్యూఎస్ఎస్ ఏఈలు చంద్రశేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు





## ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిలుపుదల

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి సీ కే న్యూస్ ఫిబ్రవరి 1:** జిల్లాలో శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) నిలుపుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఫిబ్రవరి, 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం మార్చి, 3వ తేదీన జరుగుతుందని, ఎన్నికల ప్రక్రియ మార్చి 8వ తేదీన ముగుస్తుందన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. జిల్లాలో శాసన మండలి సభ్యుల ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయంలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) నిలుపుదల చేయడం జరిగిందని, దీనిని ప్రజలు గమనించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

